# తొలి వెలుగు

ఆదివారం, 19 సెప్టెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్

తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## సోనూకు "పన్ను" పోటు



ముంబై, తొలివెలుగు: కరోనా లాక్‌డౌన్ కాలంలో ఆపద్బాంధవుడిగా నిలిచిన ప్రముఖ నటుడు సోనూసూద్ చిక్కుల్లో పడ్డారు. సోనూసూద్,ఆయన సహచరులు కలిసి రూ. 20 కోట్లకు పైగా పన్ను ఎగవేసినట్లు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ సంచలన ప్రకటన చేసింది. నాలుగు రోజులుగా ఆయన ఇళ్లు, ఆఫీసుల్లో సోదాలు జరుగుతున్నాయి.

## ఆ రైతు పింఛన్ 52 కోట్లు!





పాట్నా, తొలివెలుగు: బీహార్‌లో ఈమధ్య సామాన్యుల ఖాతాల్లో కోట్లకు కోట్లు జమ అవుతున్నాయి. ఈమధ్యే కటిహార్ జిల్లాలో ఆరో తరగతి చదివే విద్యార్థి అకౌంట్ లో రూ. 900 కోట్లకు పైగా చూపించగా.. తాజాగా ముజఫరాపూర్ జిల్లాలో రామ్ బహదూర్ షా అనే రైతు పింఛన్ ఖాతాలో రూ. 52 కోట్లు పడ్డాయి.

## "షా"బ్బాష్ ఈటలా!

**హుజూరాబాద్, తొలివెలుగు:**



నిర్మల్ సభలో ఓ ప్రత్యేకమైన దృశ్యం.. గమనించిన వారికి అర్థం అవుతుంది. ఆ సీన్ హుజూరాబాద్ అభ్యర్థి ఈటల రాజేందర్ కు కొండంత బలాన్ని ఇచ్చింది. అవును.. బీజేపీలో నెంబర్ టూ.. కేంద్రం హోంమంత్రి అమిత్ షా పదే పదే ఈటలను ముందుకు రమ్మని పిలిచారు. ఇప్పటిదాకా ఈటలను ఎవ్వరూ పట్టించుకోవటం లేదు.. బీజేపీ ఒంటరిని చేసింది అన్న ప్రచారానికి దీంతో తెరపడ్డట్టైంది. సాధారణంగా రాష్ట్ర స్థాయి నాయకులతో అంత చొరవగా ఉండని అమిత్ షా.. ఈటలను రమ్మని ఒకటికి రెండుసార్లు పిలవటం, మొహమాటపడుతున్న ఈటలను ముందుకు రమ్మనటంతో కమలం పార్టీలో ఈటల ప్రాధాన్యత ఏంటో చెప్పినట్లైంది. దీంతో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# మైండ్ గేమ్








తెలంగాణ మాత్రమే కాదు..దేశవ్యాప్త రాజకీయ పండితులు ఇప్పుడు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు. జవజీవాలు లేని తెలంగాణ కాంగ్రెస్ ఇదేనా అని ముక్కున వేలేసుకుంటున్నారు. అటు అధికార పార్టీతో పాటు అన్ని పార్టీల్లోనూ అదే ఆశ్చర్యం. నేల ఈనినట్టు ఎక్కడ చూస్తే అక్కడ జనం..గజ్వేల్ గల్లీగల్లీలో మూడు రంగుల జెండాలు.. జై కాంగ్రెస్ నినాదాల హోరు. ఇంతకీ రేవంత్ సక్సెస్ కు కారణమేంటి..?అధికార పార్టీ వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచించిన రేవంత్ మైండ్ గేమ్ పనిచేసిందా?సభకు లక్ష మంది జనం రావాలని టార్గెట్ పెట్టుకుని కాంగ్రెస్ రంగంలోకి దిగితే.. టీఆర్ఎస్ పెట్టిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- ఫలించిన రేవంత్ వ్యూహం
- పాలకపార్టీ ఎంత అడ్డుకున్నా
- గజ్వేల్‌లో లక్షల్లో ..ప్రభంజనం
- డబుల్ బెడ్ రూం సర్వే..ఇళ్లలోనే ఉండాలన్నా!
- ఊర్లలో గులాబీ విందులు కాదని మరీ..!

## పతంగితో దోస్తీ తప్పు..!

### • టీఆర్ఎస్ ఇంకేం చేసింది..?

**కామారెడ్డి, తొలివెలుగు:** బీజేపీ, టీఆర్ఎస్ ఒక్కటేననేది కాంగ్రెస్ వాదన. ఢిల్లీలో దోస్తీ..గల్లీల్లో కుస్తీలా రెండు పార్టీల తీరు ఉందంటూ విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ప్రజాసంగ్రామ యాత్ర వేదికగా టీఆర్ఎస్ పై విమర్శల దాడి పెంచింది. పైగా ఢిల్లీ పెద్దల్ని తీసుకొచ్చి మరీతిట్టిస్తోంది. బీజేపీ, టీఆర్ఎస్ ఎప్పటికీ శత్రువులేనని.. కాంగ్రెస్ ఆరోపణలను తిప్పి కొట్టే ప్రయత్నం చేస్తోంది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో బండి సంజయ్ పాదయాత్రలో పాల్గొన్నారు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## డ్రగ్స్ ఆనవాళ్లు లేవు



హైదరాబాద్, తొలివెలుగు: టాలీవుడ్ డ్రగ్స్ కేసులో డైరెక్టర్ పూరీ జగన్నాథ్,నటుడు తరుణ్ లకు క్లీన్ చిట్ లభించింది. 2017లో వారి నుండి సేకరించిన రక్తం,వెంట్రుకలు,గోళ్లు పరీక్షించిన ఫోరెన్సిక్ ల్యాబ్...వారు డ్రగ్స్ వాడిన ఆనవాళ్లు లేవని తేల్చింది. ఎక్సైజ్ శాఖ విచారణ సందర్భంగా 2017లో రాష్ట్ర ఫోరెన్సిక్ లేబొరేటరీ వారి నుండి నమూనాలను సేకరించింది. గతేడాది డిసెంబర్ 8న ఎక్సైజ్ శాఖ ఈ రిపోర్టును కోర్టుకు సమర్పించింది. ల్యాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ వాంగ్మాలన్ని కూడా కోర్టుకు సమర్పించింది.

## టెస్టులకు సిద్ధమా..?

### • కేటీఆర్‌కు రేవంత్ సవాల్

**హైదరాబాద్, తొలివెలుగు:**

కేటీఆర్ డ్రగ్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారన్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపణలు తెలంగాణ రాజకీయాలను వేడెక్కించాయి. తాను ఎలాంటి టెస్టుకైనా రెడీ అని కేటీఆర్ విసిరిన సవాల్ పై రేవంత్ స్పందించారు. డాక్టర్ల ముందు వెంట్రుకలు,రక్తపరీక్షలకు చేయించుకునేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. మీ తమ్ముడు గ్రీన్ ఛాలెంజ్ అంటున్నారు..నేను వైట్ ఛాలెంజ్ విసురుతున్నారు..డాక్టర్ల ముందు శాంపిల్స్ ఇద్దాం రెడీయా..నేను కేటీఆర్ కి సవాల్ విసురుతున్న మన పరీక్షలు పూర్తి అయ్యాక మీరు మరో ఇద్దరికి వైట్ ఛాలెంజ్ విసరండని కామెంట్ చేశారు. అప్పుడు డ్రగ్స్ ఎవరు వాడుతున్నారో తెలుస్తుంది..ఎప్పుడు రెడీయో కేటీఆర్ డేట్ ఫిక్స్ చేయాలి, చిల్లర మాటలు పక్కనపెట్టి దమ్ముంటే ముందుకు రా అని రేవంత్ సవాల్ చేశారు. ఎక్సైజ్ విచారణలో రానా,రకుల్ ప్రీత్ సింగ్ లేరు.. కానీ ఈడీ వాళ్ళను పిలిచారు వాళ్ళను కాపాడింది ఎవరు అని రేవంత్ ప్రశ్నించారు. రకుల్ ప్రీత్ సింగ్, రానా పేర్లు వస్తే ఎందుకు కేటీఆర్ వణికిపోతు న్నారని ప్రశ్నించారు రేవంత్.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రాజద్రోహం మోపుతాం!

**హైదరాబాద్, తొలివెలుగు:**





పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై తెలంగాణ సర్కార్ రాజద్రోహం కేసులు పెట్టబోతుందా..?కనీసం మూడు నెలల పాటు బెయిల్ రాకుండాకేసులుపెట్టబోతున్నారా? రేవంత్ అటాక్ తో కేటీఆర్ రగిలిపోతున్నారా..?అంటే అవుననే సమాధానం వస్తోంది. సీఎం కేసీఆర్ తాగుబోతులకు బ్రాండ్ అంబాసిడర్ అయితే, మంత్రి కేటీఆర్ డ్రగ్స్‌కు బ్రాండ్ అంబాసిడర్ అయ్యారంటూ పీసీసీ చీఫ్ కొంతకాలంగా ఆరోపిస్తూ వస్తున్నారు. సీఎం కేసీఆర్‌తో పాటు కేటీఆర్‌ను కూడా ఏమాత్రం అవకాశం దొరికినా వదలటం లేదు. డ్రామారావు అంటూ ఫైర్ అవుతున్నారు. ముఖ్యంగా 6 ఏళ్ల చిన్నారి హత్యాచారం కేసులో కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి ఫుల్ టార్గెట్ చేశారు. ఈ విషయంలో కేసీఆర్ చాలా బద్నాం అయ్యారు కూడా. అయితే,తాజాగా రేవంత్ రెడ్డిపై కేటీఆర్ స్పందిస్తూ... పెయిటింగ్ వేసుకొని బతికిన వ్యక్తికి జూబ్లీహిల్స్‌లో నాలుగు ఇండ్లు ఎలా వచ్చాయో బయటకు తీస్తామని,గుడ్డలూడదీస్తామని హెచ్చరించారు. నాకు డ్రగ్స్‌కు ఏం సంబంధం...? నా రక్తం,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అదీ వ్యాక్సిన్ షాటంటే!

**రవిశాస్త్రి కామెంట్**

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## యాంటీబాడీలు.. 90% మందిలో!

**ఢిల్లీ, తొలివెలుగు:** కరోనా వైరస్ నివారణకు టీకానే శ్రీరామరక్ష అని తాజా సెరోలాజికల్ సర్వే మరోసారి తేల్చిచెప్పింది. ముంబైలో నిర్వహించిన సర్వేప్రకారం.. పాక్షికంగా లేదా పూర్తిగా టీకా డోసులు తీసుకున్నవారు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రేవంత్‌కే మేలుచేశారా?



- షా నిర్మల్ సభతో ఎవరికి లాభం?
- కేసీఆర్ పై ఘాటు విమర్శలు ఏవీ..!
- బెంగాల్ దీదీపై వున్నంత సీరియస్ ఏదీ?
- తాము చెప్పిందే జరిగిందన్న కాంగ్రెస్
- టీఆర్ఎస్,బీజేపీ ఒకటే..ఇదే రుజువు: రేవంత్

**నిర్మల్, తొలివెలుగు:**

దేశంలో ప్రస్తుతం అత్యంత పవర్ ఫుల్ నాయకుల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒకరు. దేశ రాజకీయాలను కంటిచూపుతో శాసించే అమిత్ షా తెలంగాణ పర్యటనకు రావటం చాలా ప్రాధాన్యత సంతరించుకుంది. ఓవైపు స్టేట్ బీజేపీ చీఫ్ బండి సంజయ్ పాదయాత్ర,మరోవైపు అమిత్ షా నిర్మల్ మీటింగ్ తో బీజేపీ కొత్త ఊపు వస్తుందని భావించింది. పైగా ఇటీవల కేసీఆర్ ఢిల్లీ టూర్‌తో బీజేపీ-కేసీఆర్ దోస్తీ అని జరిగిన ప్రచారంకు షా ఫుల్ స్టాప్ పెడతారని బీజేపీ శ్రేణులు సైతం భావించాయి. కానీ, అమిత్ షా కేసీఆర్‌ను పెద్దగా టార్గెట్ చేయలేదన్న అభిప్రాయం వినిపిస్తుంది. కేసీఆర్‌ను వదిలేసి ఎంఐఎంను బూచిగా చూపించే ప్రయత్నం చేశారని, బెంగాల్‌లో మమతను తీసుకున్నంత సీరియస్‌గా కేసీఆర్‌ను తెలంగాణలో తీసుకోవటం లేదన్నది స్పష్టమైంది అన్న కామెంట్లు వినపడుతున్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రాజీనామా తప్పలేదు



**చండీగఢ్, తొలివెలుగు:**

పంజాబ్ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ రాజీనామా చేశారు. పార్టీ హైకమాండ్ సూచన మేరకు గవర్నర్ భన్వారిలాల్ పురోహిత్‌ను కలిసి రాజీనామా సమర్పించారు. ఇటీవలి పరిణామాలపై తాను ఎంతో కలత చెందానని, అవమానంగా ఫీలవుతున్నానని రాజీనామా తర్వాత అమరీందర్ తెలిపారు. పీసీసీ చీఫ్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ, సీఎంల మధ్య విభేదాలు తారస్థాయికి చేరటంతో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

# గజ్వేల్ టూ ఢిల్లీ..ఫుల్ జోష్

**ఢిల్లీ, తొలివెలుగు:**





గజ్వేల్ సభ తెలంగాణలోనే కాదు..దేశవ్యాప్త కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్తఉత్సాహాన్ని నింపుతోంది. సమీపంలో ఏ ఎన్నికలు లేకపోయినా.. ఓ బహిరంగ సభకు కార్యకర్తలు దండులా కదలి రావడాన్ని చూసి జాతీయ నేతలు సైతం పులకించిపోతున్నారు. ఇసుకేస్తే కూడా రాలదేమోనన్నట్టుగా తరలివచ్చిన కాంగ్రెస్ అభిమాన సందోహ దృశ్యాలను రీప్లేలు చేసి మరీ చూసి మురిసిపోతున్నారు.గజ్వేల్ సభ దృశ్యాలను సోషల్ మీడియా వేదికగా తాము కూడా పంచుకుంటూ.. పునర్వైభవం వస్తోందని సంతోష పడుతున్నారు. సాధారణంగా ఏదైనా రాష్ట్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఏదైనా బహిరంగ సభ నిర్వహిస్తే..అందుకు సంబంధించిన వివరాలను ఇతర రాష్ట్రాల నాయకులు పెద్దగా పట్టించుకోరు..పంచకోరు. ఒకవేళ ఆ మీటింగ్‌కు తమ అగ్రనేతలు రాహుల్, సోనియా వంటి నేతలు హాజరైతే మాత్రం..అన్ని రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగాలు వాటి తాలూకు ఫోటోలు, వీడియోలను

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- గజ్వేల్ సభకు భారీ జనం రాకపై..
- దేశవ్యాప్త కాంగ్రెస్‌లో ఊపు
- రేవంత్‌కు అభినందనల వెల్లువ
- పునర్వైభవంపై హస్తం శ్రేణుల ధీమా
- అన్ని రాష్ట్రాల సోషల్ మీడియాల్లో వైరల్

## అది నిజం కాదు : మంగ్లీ

హైదరాబాద్, తొలివెలుగు:



గిరిజన బిడ్డకు అన్యాయం జరిగితే సాటి గిరిజన బిడ్డగా మంగ్లీ కనీసం స్పందించదా..? అంటూ ప్రముఖ యాంకర్, గాయని మంగ్లీపై కొన్ని రోజులుగా విష ప్రచారం జరుగుతోంది. సింగరేణి కాలనీలో 6ఏళ్ల పాపపై హత్యాచారం జరిగితే మంగ్లీ కనీసం స్పందించలేదని, ఎదిగే వరకు ఒకలా.. ఎదిగాకాఒకలాగా ఉంటారా అనిసోషల్ మీడియా మండి పడింది. ఎన్నో మట్టి మనుషుల పాటలతో జనాన్ని అలరించే మంగ్లీపై వచ్చిన ఆరోపణల్లో పూర్తిగా నిజం లేదు. సోషల్ మీడియా లో వచ్చినట్లుగానే మొదట తొలివెలుగు కూడా మంగ్లీ పరామర్శకు రాలేదని విమర్శించింది.కానీ మంగ్లీ అప్పటికే ఆ పాప కుటుంబాన్ని పరామర్శించిందని ఆలస్యంగా తెలిసింది. తనకు విషయం తెలిసిన వెంటనే వెళ్లి పరామర్శించి వచ్చానని, అయినా కొందరు తనపై తెలిసీ తెలియక విష ప్రచారం చేస్తు న్నారని మంగ్లీ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎక్కడికొచ్చి.. ఏం అడుగుతున్నారు?



తిరుమల, తొలివెలుగు:నాగచైతన్య,సమంత విడిపోతున్నారంటూ ఈమధ్య అనేక వార్తలు సోషల్ మీడియాలో షికార్లు చేశాయి. అక్కినేని ఫ్యామిలీ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాకపోయినా..రూమర్స్ మాత్రం ఆగడం లేదు.ఇలాంటి పరిస్థితుల్లో తిరుమల శ్రీవారిని ఒంటరిగా దర్శించుకుంది సమంత. దర్శనం తర్వాత బయటకొచ్చిన సమంతను ఓ రిపోర్టర్ విడాకులపై ప్రశ్నలు వేశాడు.దీంతో సీరియస్ అయిన సమంత..ఎక్కడికి వచ్చానో కనబడటం లేదా..! బుద్ధి ఉందా అంటూ సమాధానం ఇచ్చింది.ప్రస్తుతం సమంత వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె చెప్పిన సమాధానం అభిమానులను ఆకట్టుకుంటోంది.

## ఢిల్లీ తోడు.. బండి స్పీడు

హైదరాబాద్, తొలివెలుగు:



తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్ర పార్టీ హైకమాండ్‌ను బాగానే మెప్పిస్తున్నట్టుంది. పార్టీ బలోపేతం కోసం కదిలిన బండికి అడుగడుగునా అండగా నిలబడుతూ, మరింత ఉత్సాహంగా ముందుకు సాగేలా చేస్తోంది. ప్రజా సంగ్రామయాత్రకు జాతీయ స్థాయిలో సైతం ప్రచారం దక్కేలా .. తెలంగాణ నాయకత్వానికి చేయూతనిస్తోంది. వరుసగా కేంద్ర పెద్దలని, జాతీయస్థాయి నేతలని ప్రజా సంగ్రామ యాత్రకు పంపుతూ.. బండికి నైతిక బలాన్ని అందిస్తోంది. దీంతో బండి వెంట సాగుతున్న పార్టీ శ్రేణులకు వెయ్యేనుగుల బలం వచ్చినట్టు అవుతోంది. తెలంగాణ బీజేపీలో వర్గపోరు ఉందన్న వాదనలు ఎప్పటి నుంచో ఉన్నాయి. పార్టీ సారథి సంజయ్ అయినా.. క్యాడర్‌ను కిషన్ రెడ్డి కంట్రోల్ చేస్తున్నారన్న మాటలు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మందుబాబులకు షాక్

హైదరాబాద్, తొలివెలుగు: మందుబాబులకు సర్కార్ షాకిచ్చింది. ఆది, సోమవారాల్లో వైన్స్ షాపులతో పాటు బార్లు బంద్ కానున్నాయి.జంట నగరాల పరిధిలో వినాయక నిమజ్జనం ఉండటంతో ముందు జాగ్రత్త చర్యగా మద్యం దుకాణాలు మూసివేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.ఆదివారం ఉదయం 9గంటల నుండి సోమవారం సాయంత్రం 6గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులిచ్చింది.హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో వైన్స్, బార్లు, పబ్‌లు మూసివేయనున్నారు.

## "మా" ఎన్నికల్లో రఘుబాబు

హైదరాబాద్, తొలివెలుగు: మా అసోసియేషన్ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో వాతావరణం వేడెక్కుతోంది.పోటీలో నిలుచుంటున్న వారు ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు.కాగా అక్టోబర్ 10న ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే అధ్యక్ష బరిలో మంచు విష్ణు,ప్రకాశ్‌రాజ్‌లు ఉన్నారు. ఇప్పటికే ప్రకాశ్‌రాజ్ తన ప్యానల్‌ని ప్రకటించారు.ఇక తాజాగా విష్ణు ప్యానల్ కు సంబంధించి ఓ నటుడు పేరు వినిపిస్తుంది.అది మరెవరో కాదట...నటుడు రఘుబాబు.

## అయ్యన్నకు రోజా వార్నింగ్

తిరుమల, తొలివెలుగు: ఏపీ సీఎం జగన్ పై టీడీపీ నేత అయ్యన్న పాత్రుడు చేసిన కామెంట్స్ ఏపీ రాజకీయాల్ని హీటెక్కించాయి.టీడీపీ, వైసీపీ నేతలు మాటల యుద్ధానికి దిగారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వైసీపీ ఎమ్మెల్యే రోజా అయ్యన్న వ్యాఖ్యలపై స్పందించారు. దీనికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాజీ స్పీకర్ కోడెలకు చంద్రబాబు అపాయింట్ మెంట్ ఇవ్వకుండా మానసిక క్షోభకు గురిచేశారన్న రోజా..అప్పుడు అయ్యన్న పాత్రుడు ఏమయ్యారని ప్రశ్నించారు.సీఎం అంటే ఎలా ఉండాలో జగన్‌ను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బెల్ట్ షాపులను తొలగించిందన్నారు రోజా.

## మళ్లీ పెరిగాయి..బీ అలర్ట్

ఢిల్లీ, తొలివెలుగు: దేశంలో కరోనా కేసులు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరిగాయి.గత 24 గంటల్లో 35,662 మంది వైరస్ బారినపడ్డారు. 281 మంది మృతిచెందారు.దీంతో ఓవరాల్ కేసుల సంఖ్య 3.34 కోట్లకు చేరగా..మరణాల సంఖ్య 4,44,529కు పెరిగింది. కొత్తగా 33వేల మంది కరోనాను జయించారు. దీంతో ఇప్పటివరకు రికవరీల సంఖ్య 3.26 కోట్లకు చేరింది.కేరళను మహమ్మారి వదలడం లేదు.కొత్తగా నమోదైన 35వేల కేసుల్లో 23 వేలు అక్కడి నుంచే ఉన్నాయి. 281 మరణాల్లో 131 మంది మృతులు కేరళకు చెందినవారే.ఇక కరోనా కట్టడి కోసం వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతోంది.శుక్రవారం ప్రధాని మోడీ బర్త్ డే సందర్భంగా రికార్డ్ డోసుల పంపిణీ జరిగింది. ఒక్కరోజే 2.5 కోట్ల టీకాలు పంపిణీ చేసింది ఆరోగ్యశాఖ.

## తప్పుచేశామన్న అమెరికా

**వాషింగ్టన్, తొలివెలుగు:** ఎట్టకేలకు అగ్రరాజ్యం అమెరికా తప్పు ఒప్పుకుంది.ఆగస్టు 29న జరిగిన డ్రోన్ దాడిపై స్పందిస్తూ అదో విషాదకరమైన పొరపాటు అంటూ చెప్పుకొచ్చింది.కాబూల్ ఎయిర్ పోర్టు దగ్గరలో ఆత్మాహుతి దాడుల తర్వాత ఐఎస్-కే ఉగ్రవాదుల కోసం అమెరికా బలగాలు వేట సాగించాయి.కొన్నిచోట్ల దాడులకు పాల్పడ్డాయి.ఈ క్రమంలోనే ఓచోట డ్రోన్ ఎటాక్ జరిగింది.ఈ దాడిలో 10 మంది సామాన్యులు చనిపోయారు.అయితే ఇన్నాళ్లు దీనిపై సైలెంట్‌గా ఉన్న అమెరికా తాజాగా స్పందించింది.ఆ సమయం లో ఓ వ్యక్తి కారును ట్రాక్ చేశామని..యూఎస్ సెంట్రల్ కమాండ్ జనరల్ ఫ్రాంక్ మెకంజీ తెలిపారు. ఓ ఇంటి దగ్గరలో అతడి కారులో పేలుడు పదార్థాల లోడింగ్ జరుగుతున్నట్లు గుర్తించి డ్రోన్ దాడి చేసినట్లు చెప్పారు. తీరా దాడి తర్వాత చూస్తే అవి వాటర్ వాటిల్స్ అని తేలినట్లు వివరించారు.

## చార్ ధామ్..ఇవే రూల్స్

**ఢిల్లీ, తొలివెలుగు:**



హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తీర్థయాత్రల్లో ఒకటి ఉత్తరాఖండ్ చార్ ధామ్ యాత్ర. చార్ ధామ్ యాత్ర ప్రారంభమైన నేపథ్యంలో అన్ని కరోనా జాగ్రత్తలు పాటిస్తున్నప్పటికీ.. యాత్రకు వచ్చే భక్తులకు అక్కడి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.కరోనా తీవ్ర స్థాయిలో ఉన్న రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులకు వ్యాక్సిన్‌ను తప్పనిసరి చేసింది. గంగోత్రి, యమునోత్రి, బద్రీనాథ్,కేదార్ నాథ్ ఆలయాలకు వచ్చే యాత్రికులు కరోనా వ్యాక్సిన్ తీసుకున్నట్లు సర్టిఫికెట్ ను సమర్పించాలని స్పష్టం చేసింది.ఏపీ, కేరళ, మహారాష్ట్ర నుండి వచ్చే భక్తులు మాత్రం రెండు డోసులు పూర్తైన కరోనా వ్యాక్సిన్ సర్టిఫికెట్‌తో పాటు..72గంటల్లోపు చేసిన ఆర్టీపీసీఆర్ నెగెటివ్ రిపోర్ట్ తప్పనిసరిగా సమర్పించాలి. మిగతా ప్రాంతాల వారు ఈ రెండింటిలో ఏదో ఒకటి సమర్పించిన సరిపోతుంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# డ్రాగన్ దూకుడుకు కళ్లెం ఇలా..!

**ఢిల్లీ, తొలివెలుగు:**





జలాంతర్గాముల విషయంలో చైనా వేస్తున్న అడుగులు ఇతర దేశాలకు మేలు కొలుపుగా మారాల్సి వచ్చేలా ఉంది.చైనా దూకుడుగా తన నేవీ వ్యవస్థను బలోపేతం చేసుకుంటుంది. ముఖ్యంగా తూర్పు ఆసియాలో గత 20 సంవత్సరాలుగా చైనా తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తుంది.ముఖ్యంగా 2000 సంవత్సరం వరకు చైనా-అమెరికా సంబంధాల రేషియా 1:11గా ఉండగా,ప్రస్తుతం అది 1:3 కి పడిపోయింది. కానీ అదే సమయంలో తైవాన్ వంటి దేశాలు చాలా ముందుకు వెళ్లిపోయాయి.అయితే,వారి వారి దేశాల సమస్యల నేపథ్యంలో ఒక్కో దేశం ఒక్కో నిర్ణయం తీసుకుంటూ వెళ్తున్నాయి.కానీ చైనా అంత ఎక్కువగా ఏ దేశం తన నేవీ సంపత్తిని పెంచుకోలేకపోయింది.చైనా గత 30 సంవత్సరాలుగా నేవీపై దృష్టిపెడుతూ రాగా..ఇప్పుడు పాత వాటి స్థానంలో కొత్త షిప్‌లను తీసుకొస్తుంది.మిగతా యూరోపియన్ దేశాలు ఇండో పసిఫిక్ రీజియన్ లో తమ బలాన్ని కాపాడుకుంటున్నాయి.ఈ దేశాలన్ని ఇప్పటి వరకు అమెరికా అనే గొడుగు కిందే ఉంటూ వచ్చాయి. కానీ తైవాన్ వంటి దేశాలు ఇప్పుడు అమెరికాను గుడ్డిగా నమ్మటం లేదు.

- జలాంతర్గాములు..చైనా దూకుడు
- తూర్పు ఆసియాలో డ్రాగన్ కుట్రలు
- అమెరికాతో జతకడితేనే అడ్డుకట్ట
- ఇప్పటికే ఆస్ట్రేలియా వ్యూహాత్మక అడుగులు
- నేవీ బలోపేతంపై భారత్ దృష్టి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అమ్మాయిలకు నో స్టడీస్



**కాబూల్, తొలివెలుగు:** తాలిబన్ల ప్రభుత్వం అనగానే ఆఫ్ఘన్‌లో మహిళలు ఎందుకంత భయపడ్డారో ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. గతంలో తాలిబన్ ప్రభుత్వ ఉన్న సమయంలో కేవలం అబ్బాయిలకే చదవులు, మగవారికే ఉద్యోగాలు. కానీ ఇప్పుడు మళ్లీ అవే రోజులు వచ్చేశాయి. మహిళా ఉద్యోగులను డిపార్ట్మెంట్ల వారీగా ఇంటికే పరిమితం చేస్తున్న తాలిబన్ల సర్కార్...తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. 6-12వ తరగతుల విద్యార్థులు మాత్రమే స్కూల్స్ కు రావాలని,పురుష ఉపాధ్యాయులే స్కూల్‌కు వచ్చి బోధనచేయాలని ఆదేశించింది. దీంతో ఆ తరగతుల విద్యార్థినులకు చదవులు లేనట్లేనన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.